జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం, ఏప్రిల్ 21, 2024 పేజీలు : 08



## 3వ రోజు ఆరుగురు నామినేషన్లు

పెద్దపల్లి ప్రతినిధి,,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –20: 02– పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి మూడవ రోజు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా గవ్వల శ్రీకాంత్, లింగాల లచ్చయ్య , మేకల అక్షయ్ కుమార్, జాడి ప్రేమ్ సాగర్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్కూరి సందీప్ , పిపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) పార్టీ మిగతా 2లో..







- బీజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తే నియంతృత్వ పాలనే
- కాంగ్రెస్ పార్టీతోనే సామరస్యమైన పాలన సాధ్యం
- బండి వైఫ్యల్యాలను ప్రజలకు తెలపాలి
- రాజన్న, కొండగట్టు అలయాలకు నిధులు తేని అసమర్థుడు బండి సంజయ్
- వినోద్ కుమార్ కి ఓటు అడిగే హక్కు లేదు
- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి
- పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్, వెలిచాల రాజేందర్, ఒడితల ప్రణవ్

## పదేళ్ల బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

వేములవాడ, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరెపల్లి మోహన్, వెలిచాల రాజేందర్, జిల్లా కాంగ్రెస్ నేతలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ .. రాబోయే కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. మండలాల్లో, గ్రామాల్లో ఎలాంటి వైఖరి ఉండాలని, ఎలా పై చేయి సాధించా లనేది అందరూ ఆలోచించాలని, గ్రామాల్లోకి వెళ్లాలన్నారు. వేములవాడ నియోజకవర్గంలో 283 బూత్ లు ఉన్నాయని, 160 బూత్ లలో మెజారిటీ వచ్చిందన్నారు. 80 బూత్ లలో మెజారిటీ రాలేదన్నారు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా 15 వేల మెజారిటీ తో గెలిచారని, ఈ ఎన్నికల్లో మొత్తం 283 మిగతా 2లో..



## వామ్మో.. వానరాలు..

- తారక రామ్ నగర్ లో కోతులతో జనం అవస్థలు
- రోజురోజుకూ తీవ్రమవుతున్న కోతుల బెడద
- తీవ్ర నష్టం వాటిల్లిస్తున్నాయని స్థానిక ప్రజల ఆవేదన
- నివారణ చర్యలు చేపట్టాలని వాపోతున్న ప్రజలు

జగిత్యాల రూరల్, ఎప్రిల్ 20, (ప్రజాజ్యోతి): జగిత్యాల పరిధిలోని నర్సింగాపూర్ మండలం తారక్ రామనగర్ గ్రామంలో రోజురోజుకూ పెరిగిపోతున్న కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మందలు, మందలుగా కోతులు గ్రామంలోకి చేరుకొని అలజడి సృష్టిస్తున్నాయని అంటున్నారు. ఇండ్లలోకి వచ్చి హాల్ చల్ చేస్తున్నాయని, వస్తువులు, ఆహార పదార్థాలు, చెట్లను చిందర వందరగా పడేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. కోళ్ళ ఫారం, పావురాల ఫారంలపై సైతం దాడి చేస్తూ తీవ్రం నష్టం చేకూరు స్తున్నని, అందులో ఉండే గుడ్లను పగులగుతున్నాయని, కోళ్ళు, పావు రాలను చంపి బుజిస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. పంట పొలాలలో సైతం సంచరిస్తూ నష్టం వాటిల్లుస్తున్నాయని, మామిడి చెట్లపై సంచరిస్తూ మామిడి పండ్లకు నష్టం మిగతా 2లో..

# పదేళ్ల బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

మొదటిపేజీ తరువాయి..

బూత్ లలో మెజారిటీ రావాలన్నారు. అందరూ కలిసి కష్టపడి పని చేయాలని సూచించారు. బూత్ లలో మెజారిటీ తెచ్చిన వారికి నామినేటెడ్ పదవి, మీకు కావాల్సిన అభివృద్ధి పనులకు మీ పనితీరు కొలమానం అన్నారు. మీ పని తీరు బట్టే మీకు పదవులు వస్తాయని సూచించారు. ఏ ఉర్లలో ఉన్న వారు ఆ ఊర్లలో ప్రజలకు చెప్పాలని, పార్టీ అమలు చేస్తున్న పథకాలు తీసుకుపోవాలన్నారు. 2014 వరకు కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలు, అభివృద్ధి చెప్పాలన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 48 గంటల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, ఆగస్టు 15 లోపు పంట రుణమాఫీ చేస్తామని ఇప్పటికే చెప్పాం అన్నారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల్లో గత ముఖ్యమంత్రి అత్తగారు ఊరు అని ఆరోజు హామీ ఇచ్చి నెరవేర్చని అసమర్థుడు బిఆర్ఎస్ ముఖ్యమంత్రి అన్నారు. సిరిసిల్లకి రావాల్సిన టెక్స్ టైల్ పార్కు వరంగల్ కి తరలించిన అసమర్థుడు వినోద్ కుమార్ అన్నారు. వినోద్ కుమార్ వరంగల్ కాబట్టే అక్కడికి టెక్స్ టైల్ పార్కు తరలించారని ప్రశ్నించారు. వినోద్ కుమార్ కి ఓటు అడిగే హక్కు లేదన్నారు. కవిత అరెస్టుపై డ్రామా ఆడుతున్నారని, అందరూ బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని చూస్తున్నారన్నారు. బీజేపీ మరోసారి వస్తె అంబేద్కర్ రాజ్యాంగం బదులు నియంతృత్వం వస్తదన్నారు. ఉత్తర భారతదేశంలో మోడీ గ్రాఫ్ పడిపోతుందని, అక్కడ పెద్ద ఎత్తున అడ్డుకుంటున్నారని తెలిపారు. మన దగ్గర సెంటిమెంట్ ను రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నేను వేములవాడలో ప్రతి సంవత్సరం లింగోద్భవ పూజలో పాల్గొంటున్నానని, రాముడి పేరు మీద ఓట్లు భిక్షం అడుగుతున్నారని అన్నారు. మేమంతా శ్రీరాముడిని పూజిస్తామని, ఒక బండి సంజయ్ పూజిస్తే శ్రీరాముడిని పూజించినట్టు, మేము పూజించనట్టా అని తెలిపారు. రాముడి పట్టాభిషేకం కాలేదని, కానీ అక్షింతలు తెచ్చారన్నారు. అక్షింతల పేరుతో రాజకీయం చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ 10 సంవత్సరాల్లో తెలంగాణకి ఏమి తెచ్చారో చెప్పాలన్నారు. 10 సంవత్సరాల్లో ఏం చేశారు ఫెడరల్ సిస్టంగా వచ్చేవి కాకుండా ప్రత్యేకంగా ఈ రాష్ట్రానికి ఈ నియోజకవర్గంకి ఏమైనా తెచ్చారా అని బండి సంజయ్ ని నిలదీశారు. విద్యా సంస్థలు, వైద్య సంస్థలు ఏమి తెచ్చాడని అన్నారు. ప్రసాద్ స్కీమ్ ద్వారా జోగులాంబ టెంపుల్ కి నిధులు వచ్చాయని, మరి వేములవాడ రాజన్న, కొండగట్టుకి ఎందుకు నిధులు తేలేదని అన్నారు. ఈ 5 సంవత్సరాలు బండి సంజయ్ మీ ఉర్లోకి ఎన్నిసార్లు వచ్చారని, నేను ఎంపిగా ఉన్నప్పుడు తిరగని ఊరు లేదని, తిరగని మండలం లేదన్నారు. ఎక్కడైనా రైతులు ఇబ్బందులు పడితే బండి సంజయ్ రైతుల కల్లాల దగ్గరకు వెళ్లడా, పరామర్శించాడా అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని చెప్పి ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని అన్నారు. నల్లధనం తెస్తా, 15 లక్షలు వేస్తా అన్నాడని మరి వేశారా అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్నాడని, నల్లచట్టలు తెచ్చి రైతుల నిరసనలు తెలుపుతున్నారన్నారు. నఫరత్ చోడో మొహబ్బత్ జోడో అని రాహుల్ గాంధీ దేశమంతా యాత్ర చేపట్టారని తెలిపారు.







బండి సంజయ్ మూర్ఖుడని, తల్లికి బిడ్డ గురించి మాట్లాడాడన్నారు. తల్లికి బిడ్డ పుడితే నర్స్ చెబితేనే తెలుస్తుంది అన్న మూర్ఖుడు మనకు అవసరమా అన్నారు. బిఆర్ఎస్ పని అయిపోయిందని, ఇప్పుడు బీజేపీ రాముడి ఫోటో పెట్టుకొని వస్తున్నారన్నారు. బీజేపీకి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదని, మోడీ తెలంగాణ ఏర్పాటు ను అవమనపరిచాడని పేర్కొన్నారు. అర్ధరాత్రి తలుపులు మూసి తెలంగాణ ఇచ్చారని, అమరవీరులకు అవమాన పరిచారన్నారు.

వేములవాడలో ఉన్న 283 పోలింగ్ బూత్ లలో మెజారిటీ తేవాలని, గతంలో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ ఈ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికలకు రావాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..**

కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరి కృషితోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచానని, ధనవంతులు, పెట్టుబడిదారులు డబ్బుల వర్షం కురిపించిన లొంగిపోకుండా, వెనకడుగు వేయకుండా నా గెలుపుకు కృషి చేయడంలో పార్టీ సభ్యులందరి కృషి మరవలేనిదన్నారు. అసెంబ్లీ ఎన్నికలే స్ఫూర్తిగా తీసుకుని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మన అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 6గ్యారెంటీలు అమలు జరుగుతుందని, ఎన్నికల ప్రచారంలో ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం కొనసాగించాలన్నారు. రైతులకు 2లక్షల రైతు రుణమాఫీ ఆగస్టులో చేస్తున్నా విషయాన్ని వివరించాలన్నారు. వేములవాడ నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలు త్వరలోనే తీరనున్నాయని, మరికొద్ది రోజుల్లో ఎల్లంపల్లి పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇప్పటికే విటిఏడిఏ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని, పెండింగ్ లో ఉన్న రూ.20కోట్లు నిధులను మంజూరు చేయించుకున్నామని తెలిపారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం, తాను కలిసి ఇప్పటికే సీఎంతో చర్చించడం జరిగిందన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటు యువతకు ఉపాధి కల్పించే అంశాలపై చర్చించడం జరిగిందని, త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కనిపించదని, ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు ఎప్పటి నుండో తెలుసని, కవితనే బతుకమ్మను పుట్టించినట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 10 ఏండ్ల బీజేపీ పనితీరును ఎండగట్టాలని, బీజేపీ చెప్పిన జన్ ధన్ యోజన, 2 కోట్ల ఉద్యోగాలు, క్రూడ్ ఆయిల్ ధరలు, నిత్యావసర ధరలు పెరగడాన్ని ఓటర్లకు వివరించాలని సూచించారు. స్థానిక ఎంపీ బండి సంజయ్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకంలో భాగంగా వేములవాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ ఎన్ని నిధులు తెచ్చాడని తెలిపారు. మతాన్ని అడ్డుపెట్టుకొని జై శ్రీ రామ్ నినాదాన్ని ఎన్నికల ముందు తెస్తున్నారని, శ్రీ రాముడు అందరి వాడని, ఆదర్శ మూర్తి, తాతా ముత్తాతల నుండి శ్రీ రామనవమి జరుగుతుందని అన్నారు. బీజేపీ ఎప్పుడు పుట్టిందని ప్రశ్నించారు. అయోధ్య రామాలయం ప్రారంభం కాకముందే అక్షింతలు పంపించారని, ఇది కేవలం ఎన్నికల్లో గెలుపు కొరకేనని స్పష్టం చేశారు. మోదీ గెలుపు సాధ్యం కాదని తెలిసే హిందు నినాదాన్ని ముందుకు తీసుకువస్తున్నారని, మతం, ప్రాంతం పేరిట బీజేపీ దేశాన్ని విడగొట్టాలని చూస్తే, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరిట ఏకం చేసే యాత్ర చేపట్టాడని అన్నారు. ప్రపంచంలో ఏకైక లౌకిక దేశం భారతదేశం అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం కీలక పాత్ర పోషించాలని, భారీ మెజారిటీ అందించి, అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**వెలిచాల రాజేందర్ మాట్లాడుతూ..**

బీజేపీకి హఠావో దేష్ కి బచావో అనే నినాదంతో బీజేపీని బోంద పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. సెంట్రల్ లో మేమే, స్టేట్ లో మేమే అనేది బీజేపీ నినాదం అని, ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నినాదం మనదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మోడీ గురించి చెబితే 3గంటల సినిమా సమయం కూడా సరిపోదని తెలిపారు. బండి అంటే సున్నా అని, మోడీ ఆటోమేటిక్ వాషింగ్ మిషన్ ధర 8500 కోట్లు(ఎలెక్టోరల్ బాండ్లు) అన్నారు. వాషింగ్ మిషన్ లో వేసిన వారు సచ్చిలుగా బయటకు వస్తున్నారని, బీజేపీకి 3వ సారి ఓటేస్తే దేశం విచ్చిన్నమే అన్నారు. శ్రీ రాముడు మోడీ మీద, బీజేపీ మీద చాలా ఆగ్రహంతో ఉన్నాడని అన్నారు. శ్రీ రాముడు అందరి వాడని, మోడీ, సంజయ్ లు విభేదిస్తున్నారన్నారు. రాముడే వారికి బుద్ధి చెబుతాడన్నారు. బండికి జ్ఞానం, విజ్ఞానం లేదన్నారు. సీఎస్ఆర్ తో కరోన, విద్య, వైద్య సంస్థలు, దేవాలయాలకు బీజేపీ ఏం చేసిందన్నారు. నేను నా టర్న్ ఓవర్ లో 2కోట్లు ఇచ్చానని, కేసీఆర్ అబద్ధాల కోరని, ఏది చెప్పిన అబద్ధమే అన్నారు. ప్రసాద్ స్కీమ్ లో ఒక్క రూపాయి లేదన్నారు. బీజేపీ గెలుపు దేశానికి, రాష్ట్రానికి అరిష్టం అన్నారు.

**హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ..**

వేములవాడ పుణ్యక్షేత్రం మా ఇంటి వెలుగని అన్నారు. ఇక్కడ సమావేశం చూసిన తరువాత బీజేపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా వస్తుందా అని నాకు డౌట్ ఉందన్నారు. బూత్ స్థాయిలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అడగాలని, ఓట్లు వేపించాలన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ లకు ఓటు ఎందుకు వేయాలని, ఇంటింటికీ వారికి అవగాహన కల్పించాలన్నారు. నిరుద్యోగం పెరిగిందని, ధరలు పెంచారన్నారు.

ఉపాధి హామీ తెచ్చింది కాంగ్రెస్, ఆహార భద్రతా చట్టం తెచ్చింది కాంగ్రెస్, 108 అంబులెన్స్ లు తెచ్చింది కాంగ్రెస్, ఫీజు రీయింబర్స్మెంట్ తెచ్చింది కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. ఇప్పుడున్న ఎంపి ఈ 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏం చేశారో బండి సంజయ్ చెప్పాడా అన్నారు. 2009-14 వరకు పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి తప్ప వేరే వాళ్ళు చేసింది లేదన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్,వందలాది బోర్లు వేశారని, రోడ్లు వేశారని, విద్యాసంస్థలు, వైద్య సంస్థలు తెచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పని పార్టీ అన్నారు. మేము హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలో వంద రోజుల్లోనే 3 అమలు చేశామ్అన్నారు. కరీంనగర్ పార్లమెంటు లో మహిళల ఓట్ల శాతం అధికంగా ఉందని, గ్రామాల్లోకి వెళ్లి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి బూత్ లో మెజారిటీ తెచ్చుకోవాలన్నారు. కరీంనగర్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతున్నారని, సర్వేలు కాంగ్రెస్ కి అనుకూలంగా ఉన్నాయన్నారు. జూన్ 3వ ఫలితాల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని, బిఆర్ఎస్ కి ఓటు వేసి వృదా చేసుకోవద్దన్నారు. బీజేపీ సోషల్ మీడియా ప్రచారం తప్ప గ్రౌండ్ రియాలిటీ లేదన్నారు. నిజాన్ని ప్రచారంలో ఉంచాలి లేదంటే అబద్ధం ప్రపంచం చుట్టేసి అదే నిజం అవుతుందని బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ అదే చేస్తుందని తెలిపారు. బై బై బండి.. బై బై మోడీ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. యువకులకు అవకాశం ఇవ్వాలని, మహిళలను కూడా తీసుకుపోవాలని, మహిళలు గ్రామాల్లోకి వెళ్లి వారికి అవగాహన కల్పించాలన్నారు. రేపు రాజకీయంగా భవిష్యత్ ఉండాలన్న ఇప్పటి నుండే ప్రజల్లోకి వెళ్లాలన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు ఉన్నాయని, ఇప్పుడు కష్టపడితే అప్పుడు మీ గెలుపుకు ఉపయోగపడుతుందన్నారు.

## 3వ రోజు ఆరుగురు నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థిగా మోతే నరేష్ తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మూడు రోజులు కలుపుకొని పద మూడు మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వామ్మో.. వానరాలు..

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నాయని అసహనం చెందుతున్నారు. కోతులను తరిమికొట్టే తరుణంలో దాడులకు పాల్పడి, గాయపరుస్తున్నాయని భయాందోళ చెందుతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు దృష్టి సారించి, కోతుల బెడద నుండి నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## బారి మెజారిటీ తో ఎంపీగా ధర్మపురి అరవింద్ ని గెలిపించుకుందాం

**బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి బలం**

**బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి**





మల్లాపూర్ ఏప్రిల్20,ప్రజాజ్యోతి: మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బిజెపి మండల బూతు స్థాయి సమావేశం మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు.పార్లమెంట్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ సుధాకర్ పాల్గొని మాట్లాడరు.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ గెలుపుకై ప్రతి కార్యకర్త పట్టుదలతో కృషి చేయాలని పార్లమెంట్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ సుధాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా పనిచేసే బాధ్యత మనపై ఉందని కార్యకర్తలకు సూచించారు.ఈ బిజెపి కోరుట్ల కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, మల్లాపూర్ మండల ఇన్చార్జ్ రుద్ర శ్రీనివాస్, జిల్లా మహిళా కార్యదర్శి ఎర్ర లక్ష్మి , కార్యవర్గ సభ్యులు అంజమ్మ, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజ్, ఎస్టి మోర్చా అధ్యక్షుడు రాజేందర్,బిజెపి టౌన్ ప్రెసిడెంట్ సోమ అశ్విన్,బిజెపి మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ,సీనియర్ నాయకులు డబ్బా రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 5% రాయితీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ టి మోహన్**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఐదు శాతం రాయితీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి పట్టణ కమిషనర్ టి. మోహన్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటి పన్ను చెల్లింపు దారులకు ఇంటి పన్నుపై ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు ఇస్తున్న 5% రీబెట్ ను మున్సిపల్ అధికారులకు చెల్లించి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రతి సంవత్సరము లాగా ఈ సంవత్సరం 2024 –2025 సంవత్సరం ఈ నెలలో 30 తారీఖు వరకు ఇంటి పన్ను చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 5% రిబేట్ {రాయితీనిసద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ నెల ఆఖరి వరకు ఇంటి పన్ను చెల్లించి మున్సిపల్ అధికారులకుసహకరించాలని ఆయన కోరారు.

## డాక్టర్ రఘు ను పరామర్శించిన జువ్వా డి



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణానికి చెందిన డాక్టర్ చిట్నేని రఘు తండ్రి కిషన్ రావు ఇటీవల మరణించగా శనివారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు వారి గృహానికి వెళ్లి డాక్టర్ చిట్నేని రఘు తో పాటు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

## దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

**టీజేయస్ నాయకులు కంతి మోహన్ రెడ్డి**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) : దేశవ్యాప్తంగా నేడు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లో టీజేయస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ చట్టాలు– ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం అంశంపై మనమేం చేద్దాం అన్న రాష్ట్రస్థాయి వర్క్ షాప్ అంశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా ప్రధాన మంత్రి తీసుకుంటున్న ఒంటెద్దు పోకడలు, అనాలోచిత నిర్ణయాల వల్ల నేడు దేశంలో ప్రజాస్వామ్య విలువలు మంట గలసిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతు వ్యతిరేక చట్టాల వల్ల వ్యవసాయదారుల నమ్మకాన్ని ప్రధాని కోల్పోయారని అన్నారు. ఈ వర్క్ షాప్ లో వివిధ అంశగాలపై ప్రొఫెసర్ కోదండరామ్ తో పాటు హరగోపాల్, డీ. నరసింహారెడ్డి, ఎన్. వేణుగోపాల్, కన్నెగంటి రవి, సయ్యద్ సలీం పాషా తదితరులు పాల్గొని ప్రసంగించారు.




# జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్న వే బ్రిడ్జిలు

**నిబంధనలు బేఖాతరు ప్రధాన రహదారికి ఆనుకుని కాంటాలు**





మంథని,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి ఇసుక రీచులు, ఇసుక డంపులు, ఇసుక కుప్పలు స్టాక్ పాయింట్ ఎక్కడ ఉంటుందో ఎక్కడ అయితే లారీలకు లోడింగ్ చేస్తున్నారో అక్కడే వేబ్రీడ్జ్ కాంటలు ఏర్పాటు చేసి ఇసుక రవాణా చేస్తున్న లారీలను అక్కడనే వేయింగ్ చెయ్యాలి. ప్రభుత్వ ఆదేశాలు కూడ అలాగే ఉన్నాయి.ప్రభుత్వ నిబంధనలను పాతర పెట్టి జనావాసాల మధ్య,ఆర్ అండ్ బి రహదారులను ఆనుకుని అధికారులు అనుమతులు ఇస్తున్నారు ప్రభుత్వ అధికారులు.కొందరు డబ్బు సంపాదనే ధ్యేయంగా అధికార పార్టీ ముసుగులో రాజకీయ పలుకుబడితో వేబ్రీడ్జ కాంటలు ఇష్టానుసారంగా ఏర్పాట్లు చేస్తున్నారు.వీరి ధనార్జనకు రహదారిపై వెళ్తున్న వాహన దారులకు, ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతున్నది.మంథని మున్సిపల్ పరిధిలోని గాంగాపురి స్టేజ్ వద్ద ఏర్పాటు చేసిన వే బ్రిడ్జి వల్ల సామాన్య ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు.ముత్తారం మండలం ఖమ్మం పల్లి ఆర్ అండ్ బి రహదారి పక్కన వే బ్రిడ్జి కి అనుమతులు ఇవ్వడం పై అనేక ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పైనా ఉందని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.వేయింగ్ సమయంలో ఎక్కువ ఉన్న ఇసుకను వే బ్రిడ్జి వద్ద తోడేస్తున్నారు.తోడేసిన ఇసుకను వే బ్రిడ్జి యజమానులు వెయ్యి రూపాయలకు ట్రాక్టర్ లోడ్ చొప్పున అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు.వే బ్రిడ్జి వద్ద సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వాటి యజమానులు ఆడింది ఆటగా పాడింది పాటగా సాగుతోంది.మంథని మున్సిపల్ పరిధి లోని గంగాపురి చౌరస్తా వద్ద వే బ్రిడ్జి వల్ల వాహన దారులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇసుక లారీలు ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు వెయింగ్ కొరకు రోడ్డుపై అర కిలో మీటరు మేరకు నిలిపి ఉంచడంతో ప్రజల రాక పోకలకలకు ఆటంకం కలుగుతున్నది.ఇసుక లారీలతో మూల మలుపు వద్ద దుమ్ము కమ్ముకుని ఎదుట ఏముందో కనిపించని పరిస్థితి నెలకొని ఉంటుంది .ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే తప్ప అధికారులు చర్యలు తీసుకోరా? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గంగాపురి స్టేజీ ని ఆనుకుని ప్రమాదాలకు నెలవై ఉన్న వే బ్రిడ్జి నీ ఇక్కడి నుంచి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా పూసాలలో బొడ్రాయి వేడుకలు



సుల్తానాబాద్ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాలలో భూలక్ష్మి, మహాలక్ష్మి, గ్రామశీల బొడ్రాయి,పోచమ్మ తల్లి బోనాలు గ్రామంలోని భిన్న కుల సంఘాల ప్రజలు భారీ ఎత్తున రెండు వేల మంది మహిళలు ఊరేగింపుగా రావడం జరిగింది,పోచమ్మ తల్లి కి బోనాలు సమర్పించి, బైండ్ల వారిచే పట్నం వేసి, గావు. పట్టిన అనంతరం నైవేద్యం సమర్పించి మహిళలు బోనం తీసుకువెళ్లడం జరిగింది,ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ, రాజమల్లు, హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు.. గ్రామ దేవతలే తమను కష్టనష్టాల నుంచి కాపాడుతారని ప్రజలు అమ్మవార్లకు ప్రతీకగా ఊరి మధ్యలో బొడ్రాయిని ఏటా కొలుపులు, పూజలు అభిషేకాలు బోనాలు సమర్పిస్తారని అన్నారు, ఆ సమయంలో ఊరంతా ఏకమై కులమతాలకు అతీతంగా జాతర జరుపుతారని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని అమ్మవార్ల దీవెనలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖంగా సంతోషాలతో పాడిపంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపన పూజలు ఒక ప్రాంతంలో ఒక విధానాన్ని అవలంబిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినపాల ప్రకాష్ రావు, కుమార్ కిషోర్ ,మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం కోట రంగారెడ్డి పురం ప్రేమ్చందర్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, వలస నీలయ్య, పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, చిలుక సతీష్ ,పురం రమణ, అలుగువెల్లి తిరుపతిరెడ్డి, కొయ్యడ రమేష్, చొప్పరి సుమన్, వేగోళం శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, కంకణాల ఆశాలు, ఆగండ్ల శంకర్,మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం మాజీ చైర్మన్ ఉస్తం రవి కంకణాల తిరుపతి, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ కంకణాల సతీష్, పురం హరికిషన్, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీనారాయణ, బుర్ర సురేష్ గుర్రాల కిరణ్, మాజీ సర్పంచ్ లంక శంకర్ కలువల శ్రీను, తమ్మన వేణి సతీష్, మల్లారెడ్డి, గడ్డం అంజి బుర్ర సునీల్, వడాల శేఖర్, పూసాల సాంబమూర్తి, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## జగిత్యాలలో పిఎఫ్ పాస్ పోర్ట్ కార్యాలయాల ఏర్పాటు జీవన్ రెడ్డితోనే సాధ్యం

**జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి ఇంటింటా ప్రచారం**



జగిత్యాల టూన్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): గత నలభై ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉండి జగిత్యాల నియోజవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపిస్తే పార్లమెంట్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని పని చేసే నాయకునికి పట్టం కట్టాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ఓటర్లను కోరారు. జగిత్యాల పట్టణంలోని 37వ వార్డులో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు 230 రూపాయలు మంజుర్ ఉందని రాబోయే రోజుల్లో 300 రూపాయలు చేయడమే లక్ష్యంగా జీవన్ రెడ్డి పెట్టుకున్నారని తెలిపారు. జగిత్యాలలో పిఎఫ్ ఆఫీస్ లేదని ఎన్నికల తదుపరి పిఎఫ్ ఆఫీస్ కూడ జగిత్యాలకు తీసుకువచ్చేలా జీవన్ రెడ్డి కృషి చేస్తారని జగిత్యాల జిల్లా కేంద్రం ఏర్పడిన తదుపరి పాస్పోర్ట్ కార్యాలయం లేకపోవడం దురదృష్టకరమని చెబుతూ పాస్పోర్ట్ కార్యాలయం కూడ జీవన్ రెడ్డి చొరవ తీసుకొని ఏర్పాటు చేస్తారని మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి పేర్కొన్నారు.



## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ అన్నాడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఒక్క గొప్ప విజన్ తో టెక్నాలజీ పరంగా హైటెక్ సిటీ నిర్మించి నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాడని అని ,చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని నేటికి రాష్ట్రంలో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాన్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొమ్మాటి లక్ష్మణ్ ఎల్లోజి ఎర్రోజు కిషన్ బాలయ్య ఎండి ఇస్మాయిల్ రాజు తిరుపతి పోశయ్య దేవేందర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మధు యాష్కిగౌడ్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరం చంద్

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) : టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ను సుప్రీంకోర్టు న్యాయవాది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరం చంద్ శనివారం ఉదయం బంజారాహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. మధుయాష్కి గౌడ్ తల్లి అనసూయ ఇటీవల మరణించిన నేపథ్యంలో.. కొమిరెడ్డి కరం చంద్ ఆమె చిత్రపటానికి నివాళులర్పించి తన సంతాపాన్నిప్రకటించారు. మధుయాష్కి గౌడ్ కు తన సానుభూతిని తెలియజేశారు.

### చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా
## కొండగట్టులో ఆర్జిత సేవలు రద్దు



మల్యాల, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న సన్నిధిలో 23వ తేదీ మంగళవారం శ్రీ హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి దీక్ష స్వాములు మరియు భక్తులు వేల సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి వస్తారు కాబట్టి 22 వ తేదీ సోమవారం నుండి నుండి తేది 24 వ తేదీ బుధవారం అన్ని ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ చంద్రశేఖర్ ప్రకటనలో తెలిపారు.

## పోచమ్మ బోనాల కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి) పూసలలో బొడ్రాయి శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో భాగంగా శనివారం పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మినిపల ప్రకాష్ రావు గాజుల రాజమల్లు అంతటి అన్నయ్య గౌడ్, అబ్బాయి గౌడ్, సాయిరి మహేందర్,చీగిరి శ్రీనివాస్,గణేష్, వేగోళం శంకర్ గౌడ్ చిలుక సతీష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కిషోర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



### అప్రమత్తత, ఆలోచన, అవగాహన వల్లే
# సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలం

**మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత సందేశాలు, లింకులు నమ్మవద్దు.**
**సైబర్ నేరానికి గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయండి.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) ప్రజల అప్రమత్తత, ఆలోచన, అవగాహన వల్లే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జిల్లా ఎస్పీ తెలిపారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతోనే సైబర్ నేరాల్ల వలలో పడవద్దని,మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత సందేశాలు, లింకులు,సోషల్ మీడియా లో వచ్చే లింక్స్ నమ్మి ప్రజలు ఎవరు కూడా మోసపోవద్దని ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100, నెంబర్కు తక్షణమే కాల్ చేయాలని సైబర్ నేరాల పట్ల ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఈ వారం రోజులు వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు**

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితులు ఇన్స్టాగ్రామ్ లో ధని ఫైనాన్స్ అనే లింక్ చూసి దాన్ని క్లిక్ చేయగా ఒక లక్ష రూపాయలు లోన్ ఇస్తామని అతడికి వాట్సప్ లో మెసేజ్ రావడం జరిగింది. బాధితుడు అది చూసి రెస్పాండ్ కాగా దాని ఫైనాన్స్ నుంచి కాల్ చేస్తున్నట్టుగా చెప్పి అతను వద్దనుండి లోన్ సాంక్షన్ అయింది సంబంధించి ప్రాసెసింగ్ ఫ్రీ జీఎస్టీ అలాగే ఫస్ట్ ఈఎంఐ చార్జెస్ అని చెప్పి అమౌంట్ పంపించమనగా బాధితుడు 23,000/- రూపాయలు నష్టపోవడం జరిగింది. కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాట్సాప్ లో గుర్తు తెలియని నెంబర్ నుండి ఎంటర్ క్యాప్చ వర్క్ పార్ట్ టైం జాబ్ అని మెసేజ్ రావడం జరిగింది.బాధితులు రెస్పాండ్ కావడంతో క్లిక్ ఇండియా అనే వెబ్సైట్లో క్యాప్ చార్జ్ ఎంటర్ చేయడం ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చు అని చెప్పడంతో అది నమ్మి బాధితులు చేయగా ఇనిషియల్ గా ఒక అకౌంట్ ఓపెన్ చేసి వాళ్లకు అకౌంట్లో అమౌంట్ ఉన్నట్టుగా ఏర్పాటు చేసి ఆ అమౌంట్ తీసుకోవడానికి మీరు కొంత డిపాజిట్ చేయాలని చెప్పగా వారు అది నమ్మి దాదాపుగా 70,000/- రూపాయలను మోసపోవడం జరిగింది. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు క్రెడిట్ బే యాప్ లో లోన్ అప్లై చేయడం జరిగింది. 48 గంటలలో మీకు లోన్ రావడం జరుగుతుంది అని చూశారు దాంతో కస్టమర్ కేర్ నెంబర్ కి కాల్ చేయడానికి ఫేస్బుక్లో వెతకగా ఒక ఫ్రాడ్ నెంబర్ వచ్చింది. అతనికి కాల్ చేయగా అతడు మొబి క్విక్ యాప్ డీటెయిల్స్ ని షేర్ చేయమనగా బాధితుడు సస్పెక్ట్ కి తన మూవీ అకౌంట్ డీటెయిల్స్ అన్ని ఇవ్వడం జరిగింది. మరియు ఓటిపి షేర్ చేసుకోగా 40,600 /- రూపాయలు నష్టపోయారు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితులకి క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని కాల్ చేయగా బాధితుడు అది నిజమని అనుకొని క్రెడిట్ కార్డ్ డీటెయిల్స్ మరియు ఓటీపీలో షేర్ చేసుకోవడం జరిగింది దాంతో 49,500/- రూపాయలు నష్టపోయారు.

**సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు**

మీకు లాటరి,లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ?.. ఆశపడకండి, అనుమానించండి.వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చెయ్యండి. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి,మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు. వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్రకటనలను నమ్మకండి. తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు. ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చెయ్యండి. మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి.

# కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**ఒడి బియ్యాన్ని సమర్పించిన మహిళ భక్తులు**
**యజ్ఞ పూర్ణావృతి చేసిన అర్చకులు..**
**ఘనంగా అలయం లో బలిహరణ వేడుకలు,స్వామి వారి పల్లకి సేవ**
**ఆలయ కమిటీ, అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదూరు గ్రామంలో ప్రతి సంవత్సరం వార్షికంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతాయి. గ్రామస్తులు దాతల సహకారం తో దేవలయకమిటీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఏర్పాట్లు చేయగా బండారంగాపూర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి మాదవ చార్యుల



ల కనకమలచే స్వామి వారి కళ్యాణం జరిగింది. మూడు రోజులుగా స్వామి వారి అలయం లో లోక కళ్యాణం కోసం జరుగుతున్న యజ్ఞం పుర్ణహృతిచేశారు. అనంతరం అలయం లో అలయ బలిహరణ కార్యక్రమంనిర్వహించారు.స్వామి వారిని ప్రత్యేక పల్లకిలోబ జాబజంత్రిలతో ఎదుర్కొంటూ ప్రత్యేక కల్యాణ మండపంలో కోలువు తీర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మల కు కళ్యాణం నిర్వహించారు. కళ్యణం అనంతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు. భక్తులు ప్రత్యేక ముక్కులు చెల్లించు కున్నారు. దేవాలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అలయం వేంకటేశ్వర స్వామి వారిని కోరుట్ల ఎమ్మెల్యే మాతృమూర్తి కల్వకుంట్ల సరోజమ్మ, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు,ఎంపీపీ జాజల భీమేశ్వరి పాల్గొన్ని ప్రత్యేక పుజలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్ ,ఆలయ అర్చకులు డింగిరి లక్ష్మణమూర్తి చార్యులు, దేవస్థాన కమిటీ చైర్మన్ ఏడపల్లి వెంకట స్వామి , కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దు చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు ఎస్ పి వినోద్ కుమార్







మల్లాపూర్ ఏప్రిల్20,(ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా మల్లా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు ఓబులపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా అదనపు ఎస్ పి వినోద్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్ పి మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టులను పకడ్బందీగా 24×7 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లాలోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్య వేక్షణలో చెక్ పోస్టులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసి వాహన నమోదు రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు.

### అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్లను
## సీజ్ చేసిన అధికారులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని ములరాంపూర్ సదర్ మట్ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి ని తరలిస్తున్న విజాయ్ కు చెందిన రెండు టిప్పర్ లను ఇబ్రహీంపట్నం తహశీల్దార్ ప్రసాద్ శనివారం పట్టుకుని సిజ్ చేసి తహసీల్ కార్యాలయానికితరలించారు.ఈసందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా మొరం, మట్టి రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు.





## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

**ముత్తారం ఎస్సై మధుసూదన రావు..**

ముత్తారం ఏప్రిల్ ,20 (ప్రజా జ్యోతి) శనివారం రోజు మండలంలోని సీతంపేట్ గ్రామానికి చెందిన పులిపాక మహేష్, తండ్రి పేరు ఓదెలు, 33 సం,లు, అనునతనికి AP36TB 3969 నెంబర్ గల అశోక లేలాండ్ లారీ ఉండగా అట్టి లారీకి సరిగా గిరాకి లేనందున డబ్బులకు ఇబ్బంది అవుతుండగా ఎలాగైనా అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఆలోచన చేసి మానేరు నుండి ఇసుకను ఎలాంటి పత్రాలు లేకుండా దొంగతనము చేసి అక్రమంగా అమ్ముకొని డబ్బులు సంపాదించాలని ఆలోచన చేసి మానేరు ఇసుకను దొంగతనము చేసి సీతంపేట్ గ్రామ శివారులో డంప్ చేసుకొని అట్టి డంప్ చేసుకున్న ఇసుకను తన లారీలో లోడ్ చేసుకొని అమ్ముకుందామని తన లారీలో లోడు తో ఉండగా సమాచారం మేరకు పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నాట్లు ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపినారు.

## నివేదిత వృద్ధాశ్రమంలో అన్న దానం



కోరుట్ల ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి: కోరుట్ల పట్టణానికిచెందిన తిరుమల లక్ష్మి మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కుటుంబ సమేతంగా రేగుంట లోని నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం అన్నదానము చేశారు. ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానంతో పాటు పళ్ళు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే కోరుట్ల పట్టణంలోని అనాధలకు హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో గంగాధర్ కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీపీ రవిని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లేశం

మల్యాల, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) మల్యాల మండల నూతన ఎంపీపీగా పదవి బాధ్యతలు చేపట్టిన పోతాని రవిని శనివారం టిఎస్ఎస్ డబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# బ్రిడ్జి ఏర్పాటు చేయాలని పొన్నంకు వినతి పత్రం అందజేత

గన్నేరువరం ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) : గన్నేరువరం నుండి కరీంనగర్ కు మానేరు నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్, జేఏసీ ప్రధాన కార్యదర్శి పుల్లెల రాములు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా లారెన్స్ స్కూల్ వెనుక నుండి స్మశాన వాటికి పక్కనుండి మధ్యలో కిలోమీటర్ల పొడవు బ్రిడ్జి నిర్మాణం మైసమ్మ గుట్ట వరకు నిర్మిస్తే 80 గ్రామాలకు రాకపోకలకు సౌకర్యం జరుగుతుందని విద్యకు, ఉపాధికి ,వైద్యానికి అన్ని విధాలుగా కలిసి వస్తుందని వారు పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందన్నారు. మూడు మండలాల ప్రజల సౌకర్యార్థం కొరకు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఎలక్షన్ కోడు ముగియగానే బ్రిడ్జి జేఏసీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణం కొరకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



## గురుకులంలో 12 సీట్లు సాంధించిన సాతారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



మల్లాపూర్ ఏప్రిల్20 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీఎస్ డబ్ల్యూ ఆర్ఈఐఎస్, ఎస్సి, ఎస్టీ,బిసి గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశలకి 2023–24 విద్యా సంవత్సరానికి చేపట్టిన ఉమ్మడి ప్రవేశ పరీక్షల్లో ఎంపీపీఎస్ సాతారం పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణులు అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనుగందుల శ్రీనివాస్ తెలిపారు.కాగా ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థిని విద్యార్థులు పనాస తర్షిత్, ఎర్ర మనోరిత, పందిరి విశ్వక్, సుంకె సూర్యతేజ, మైదం ఔహ్నవి, బందెల చత్రష్, గట్ల విక్రాంత్, బడె నిహల్, గుర్రం హన్విక, సైరు అభినయ్, కగ్ మోక్షిత్, ఎల్ల షైనిత విద్యార్థులు సీట్లు సాధించారు. దీనిపై పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎనుగందుల శ్రీవాస్ అలాగే ఉపాధ్యాయిలు విడిసి చైర్మన్ పోతర్ల ప్రవీణ్, రమేష్, పాఠశాల చైర్పర్సన్ నిగ శ్యామల, మాజీ చైర్మెన్ మైదం రాజురెడ్డి, బొడ్డు రాజేష్, గున్నాల శ్రీఖవాస్ గ్రామస్థులు అభినందించారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

**జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్.**



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) విద్యార్థులకు విద్యా బుద్దులు చెప్పడమే కాకుండా వారి జీవితాలను ప్రభావితం చేసేది ఒక్క ఉపాధ్యాయుడే అని డిఇఓ రమేశ్ కుమార్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జూపల్లి ప్రకాష్ రావు కు ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై అభినందించారు.ప్రకాష్ రావు వృత్తి పట్ల నిబద్ధత అంటూ, సమయ పాలన పాటిస్తూ ,చక్కన బోధన తో విద్యార్థులు మనస్సులలో స్థానం సంపాదించుకున్నారు అన్నారు.ఇలాంటి గొప్ప అనుభూతి ఒక్క ఉపాధ్యాయునికి మాత్రమే దక్కుంతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు లోకిని శారద, మరియు ఉపాధ్యాయులు వారి సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ రఘుపతి, డిసిఈబి సెక్రటరీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మోతీలాల్,భాగ్యరేఖ,చకినాల శ్రీనివాస్, తాళ్ళపల్లి అంజయ్య, ఉపాధ్యాయ బృందం,వివిధ సంఘాల బాధ్యులు,విద్యార్థినీ విద్యార్థులు,స్నేహితులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ పట్టణ దళిత మోర్చా ఉపాధ్యక్షుడి పదవికి సిరిపాటి వేణు రాజీనామా



హుజురాబాద్ / ప్రజాజ్యోతి : భారతీయ జనతా పార్టీ పట్టణ దళిత మోర్చా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న సిరిపాటి వేణు బీజేపీ పార్టీకి, తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తి గత కారణాల వలన బీజేపీ పార్టీ సభ్యత్వానికి, తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు, ఈ రాజీనామా పత్రాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి అందజేసినట్లు తెలిపారు. ఇంత కాలం బీజేపీ పార్టీలో తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగానే కొనసాగుతానని వేణు పేర్కొన్నారు.

## బేసిక్స్ ఆఫ్ రీసెర్చ్ మెథడాలజీ & ప్రాజెక్ట్ రిపోర్ట్ పుస్తకం ఆవిష్కరణ



కోరుట్ల ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ బూర్ల నరేశ్, కరీంనగర్ కు చెందిన కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ గుండా శ్రీనివాస్ లు రచించిన "బేసిక్స్ ఆఫ్ రీసెర్చ్ మెథడాలజీ & ప్రాజెక్ట్ రిపోర్ట్ "పుస్తకాన్ని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ పరిశోధన పరిజ్ఞానం అవసరమని ఈ పుస్తకం తెలంగాణ లోని అన్ని విశ్వ విద్యాలయాల బి.కామ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వై. రామ కృష్ణ, వి.శ్రీకాంత్, అనంత కుమార్, డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పుస్తక రచయిత డా . బూర్ల నరేష్ కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వాసవి అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు 74 వ జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు**



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు 74 వ జన్మదినం సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ కార్యాలయంలో ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా సంక్షేమమే ద్యేయంగా, ప్రజా అభివృద్ధికి తోడ్పాటు చేసిన గొప్ప వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు. ఐటీ రంగంలో హైదరాబాద్ ని దేశంలో మొదటి స్థానంలో నిలిచేల చేసిన ఘనత బాబు కే చెందుతున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్,కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మచ్చ ఆంజనేయులు,ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు చేట్కూరి నారాయణ గౌడ్,టీ.ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, టిఎన్టియుసి నాయకులు జెట్టి కొమురయ్యా,తంగళ్లపెల్లి మండల ప్రధాన కార్యదర్శి పంజా బాలరాజు,బండారి నారాయణ,ఆరే మల్లేశం,బైరగొని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి పుస్తె మట్టెలు వితరణ చేసిన

**ఎంపీపీ జనగామ శరత్ రావు**



ముస్తాబాద్ ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో కమ్మరపెల్లి పద్మ కీ"శే" నర్సయ్యల కూతురు పూజ వివాహం ఆదివారం రోజున ఉన్నందున వారి ఇంటికి వెళ్లి పుస్తె–మట్టెలు వితరణ చేసిన ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు.ఇట్టి పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్,సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షలు పుల్లూరి సంతోష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు వంగూరి దిలీప్,రజక సంఘం మండల అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు బుర్ర సంతోష్, కాసులువాదా శ్రీనివాస్, చెక్కపెల్లి వెంకటేష్,మెరుగు వెంకటేష్ తదితరులు అందించారు. ఎంపీపీ జనగామ శరత్ రావుకు వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## రాజన్న సేవలో వెలిచాల రాజేందర్ రావు

వేములవాడ, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని శనివారం కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు తన కుమార్తెతో కలిసి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కోర్కెలు తీర్చే కోడె మొక్కును చెల్లించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు రాజేంద్ర రావుకు స్వాగతం పలికారు. అనంతరం గర్భ గుడిలోకి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజేందర్ రావు వెంట వేములవాడ ఎమ్మెల్యే తనయుడు ఆది కార్తీక్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్




కరీంనగర్, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇందులో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండీ జమీలొద్దీన్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత



జమ్మికుంట,ఏప్రిల్20( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన ఉమ్మగోని మహాత్మ గత 10రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న సిరిసేడు గ్రామానికి చెందిన దేశిని విజయ్ తన మిత్రుల ద్వారా కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. మృతుని కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం ను అందించి అండగా నిలిచారు.. ఈ కార్యక్రమంలో అనగోని రమేష్, ఉమ్మగొని రమేష్, దేశిని మహేష్ ,మురహరి శంకర్, దేశని వీరేశం, ఉమ్మగొని ఓదెలు, శ్రీపతి రాజు, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, మృతిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన 5 వాహనాలు ఏప్రిల్ 25న వేలం

**జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఏప్రిల్ –20:వివిధ కేసులలో పట్టుబడిన 5 వాహనాలను ఏప్రిల్ 25న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలలో హోండా షైన్, బజాజ్ పల్సర్, హీరో గ్లామర్, హోండా సిబి ట్విస్టర్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, టివిఎస్ స్టార్ సిటీ వాహనం స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో కార్మికుడే రాజు

**వంశీ కృష్ణ ను భారీ మెజార్టీ గెలిపించండి**
**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ పాలనలో సింగరేణి కార్మికుడే రాజుగా ఉండేవారడని పార్టీ ఆ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు.శనివారం సింగరేణి ఆర్జీ టు కృషి భవన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్,బిజెపి రెండు కలిసి సింగరేణిని ప్రయివేట్ పరం చేసేందుకు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, వంశీకృష్ణను గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తాడని చెప్పారు. సింగరేణి కార్మికుల భవిష్యత్తు బంగారం అయ్యే విధంగా మరిన్ని బొగ్గు బావుల ఏర్పాటుకు రూపకల్పన చేశామన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా రూ. కోటి అందించే చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు.సింగరేణి లో కారుణ్య ఉద్యోగాల నియామక పత్రాలను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.సింగరేణి కార్మికుని సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, సింగరేణి కార్మికుల ఇళ్లకు సంబంధించిన పట్టాలను త్వరలోనే అందజేస్తామని, సింగరేణి కార్మికుని వేతనానికి సంబంధించిన టాక్స్ ని ఎత్తివేస్తామని,పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించేందుకు ట్రైనింగ్ సెంటర్ ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కార్మికుల దగ్గర పైసలు వసూలు చేసి పనులు పెట్టి ఇస్తానని చెప్పిన కొప్పుల ఇవాళ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని బిఆర్ఎస్,బిజెపికి ఓటు వేస్తే దళారులకు ఓటు వేసినట్లేనని సింగరేణి కార్మిక క్షేత్రంలో కుర్చీ వేసుకొని కూర్చుంటానన్న కేసీఆర్ ఏనాడైనా కార్మికుల సమస్యల గురించి పట్టించుకున్నావా అని బిఆర్ఎస్,బిజెపి తోడు దొంగలని ఇటీవల జరిగిన ఎన్నికలలో రావణాసుర వద వలె ఎంత అంతమొందించిన మళ్లీ పుట్టుకు వచ్చినట్లు ఎంపీ ఎన్నికలు ఉన్నాయని మళ్లీ వస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త కార్మికులంతా అన్ని గమనిస్తూనే ఉన్నారు, మీకు తగిన బుద్ధి శాస్తి చేయబోతున్నారు. రాబోయే రోజుల్లో కార్మిక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం కార్మిక క్షేత్రంలో కార్మికుల అభివృద్ధి సంక్షేమం కోసం పెద్దపల్లి ఎంపీగా గెలిచిన వెంటనే గడ్డం వంశీకృష్ణ మరిన్ని పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తామని , కాంగ్రెస్ పార్టీ నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం మొత్తం రామగుండం పారిశ్రామిక క్షేత్రం వైపు చూసినట్లు గుర్తు చేశారు.

# అమ్మ కథ వీడియో ఆవిష్కరణ

**కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.**
**మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ.**



ముత్తారం ఏప్రిల్,20.(ప్రజా జ్యోతి) మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొలిపాక శ్రీకాంత్ ఒక తల్లి తన పిల్లల కోసం కష్టసుఖాలు, అవమానాలు భరిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ తల్లిపడే బాధలను వివరిస్తూ రచించి రూపొందించిన అమ్మ కథ వీడియో సాంగ్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కలిసి శనివారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ వద్ద ఆవిష్కరించారు యువకుడు కొలిపాక శ్రీకాంత్ అమ్మ కథపై పాట రాసి, చిత్రీకరణ చేసి అమ్మ గొప్పతనాన్ని వివరించడం గొప్ప విషయమని అన్నారు యువతీ యువకులు కథ రాసి, ఆ కథను వీడియో సాంగ్ రూపంలో చిత్రీకరించడం చాలా సంతోషంగా ఉందని ఈ వీడియో చిత్రీకరణను యువత ఆదర్శంగా తీసుకొని నడవాలని తెలిపారు ఇలాంటి మరెన్నో వీడియో సాంగ్ లను చిత్రీకరించి సోషల్ మీడియా ద్వారా గుర్తింపు సాధించాలని,కళాకారుల కళా నైపుణ్యానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ,పెద్దపల్లి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,మండల మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్ ఛార్జి కోల విజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**టిపిసిసి కార్యదర్శి రహమత్ హుస్సేన్**




కరీంనగర్, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): బండి సంజయ్ ఐదు సంవత్సరాలు పార్లమెంటు సభ్యులుగా ఉండి కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి పాయి శ్వేత పత్రం విడుదల చేయాలని టిపిసిసి కార్యదర్శి రహమత్ హుస్సేన్ అన్నారు. బండి సంజయ్ పార్లమెంటు సభ్యుడుగా పార్లమెంట్కు ఎన్నిసార్లు హాజరయ్యని ప్రశ్నించారు. తెలంగాణ రావడానికి ప్రధాన కారణం పొన్నం ప్రభాకర్ అన్నారు. అందరిని ఒప్పించి తెలంగాణ తీసుకురావడానికి కారణమయ్యాడన్నారు. బండి సంజయ్ అమాయక హిందువులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నాడన్నారు. బిజెపి హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలను వంచిస్తున్నారన్నారు. బీజేపీ పాలనలో దేశం 30 సంవత్సరాలు వెనక్కి పోయిందన్నారు. పొన్నం ప్రభాకర్ పై ఇకముందు ఆవాకుల సేవకులు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బండి సంజయ్, మొన్న జరిగిన హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో 8338 ఓట్లు తెచ్చుకొని డిపాజిట్లు కోల్పోయి, ఈరోజు పొన్నం ప్రభాకర్ పై మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు హైమద్ అలీ, నగర కాంగ్రెస్ నాయకులు ధర్నా సింగ్, కుంభాల రాజకుమార్ పాల్గొన్నారు.

## అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

**పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ –20:– అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం నెంబర్ 3 లోని ఈవిఎం గోదాంను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 325 బ్యాలెట్ యూనిట్లు, 325 కంట్రోల్ యూనిట్లు, 364 వివిప్యాట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిటిఎస్, ఎన్టిపిసి లో స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు జెఎన్టియు కళాశాలలో, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్ర పర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ అడికే జైపాల్ రెడ్డి

వేములవాడ, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి తాజా మాజీ సర్పంచ్ అడికే జైపాల్ రెడ్డి సుమారు 200 మంది గ్రామస్థులతో భారీ బైక్ ర్యాలీతో వచ్చి శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## వైభవంగా శ్రీరామ పట్టాభిషేక నాటక ప్రదర్శన

**భాదేల స్వప్నలత బృందం చే ప్రదర్శన**

జమ్మికుంట,ఏప్రిల్20 (ప్రజా జ్యోతి )జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి చిన్న రథోత్సవం కార్యక్రమం నిర్వహించగా జోశ్విక నాట్య కళాక్షేత్రం బృందం గురువు భాదేలా స్వప్నలత ఆధ్వర్యంలో విద్యార్థుల చే శ్రీరామచంద్రమూర్తి యొక్క జీవిత చరిత్రను నృత్య రూపంలో ప్రదర్శించారు..విద్యార్థుల కళా ప్రదర్శనను తిలకించిన అశేష భక్త జనం వారి ప్రతిభను గుర్తించి ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో నాట్య కళా బృందం గురువు తో పాటు విద్యార్థులు బాదేల యశస్విని,సహస్ర, రూపిని, సామ్రాట్,సాత్విక,శాలిని,సంహిత,సరయు,లౌక్య, వైభవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి.**



జమ్మికుంట, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో పెట్రోలింగ్ పోలీసులకు దొరకగా హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఆ ఇసుక ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నిసార్లు చెప్పినా ఇసుక అక్రమ రవాణా దారులు తమ పద్ధతులు మార్చుకోవడం లేదని నిరంతరం పోలీసులు గస్తీ తిరుగుతూ కేసులు నమోదు చేసిన వారిలో మార్పు రావడంలేదని ఇంకొకసారి అక్రమ ఇసుక రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. గతంలో రెండు మూడు కేసులు ఉన్న ట్రాక్టర్ యజమానులు మరొకసారి అక్రమ ఇసుక రవాణా చేస్తూ దొరికితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మతసామరస్యం వెల్లువిరిసిన వేళ

**అంజన్న స్వాములకు శీతల పానీయాలు అందజేత**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి ) : మండుటెండలను సైతం లెక్కచేయకుండా కాలినడకన ప్రధాన రహదారి గుండా కొండగట్టు ఆంజనేయ స్వామి దైవదర్శనానికి వెళ్తున్న అంజన్న స్వాములకు పట్టణ ముస్లిం సోదరులు శీతల పానీయాలు అందించి మతసామరాస్యాన్ని చాటారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన జమతుల్ ఉల్మా డిస్టిక్ జనరల్ సెక్రటరీ ముక్తి మెహల్ శ్యామ్జి, జాహిద్ ముల్షాప్, ఎండి రైస్, ఎండి అజారుద్దీన్ తదితరులు శనివారం స్వామి భక్తులకు శీతల పానీయాలు అందజేయడం పట్ల పలువురు ప్రశంసించారు.

# రెండు పార్టీలు చేసిన అభివృద్ధి శూన్యం దొందు దొందే

- **బై బై బండి.. బై బై మోడీ**
- **కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి అంటే మంత్రి పొన్నం**
- **మాట తప్పని కాంగ్రెస్ పార్టీ**
- **హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**





జమ్మికుంట, ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల కు ఫీజు రీయింబర్స్మెంట్, ఆపదలో ఉన్నవారికి 108, గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి హామీ పథకం, ఆరోగ్య శ్రీ సేవలు తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ హయాంలో నేనని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు....శనివారం పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా వేములవాడ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలను చూస్తేనే కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా వస్తుందా అనే అనుమానం వస్తుందని అన్నారు.. బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ గత 5 సంవత్సరాలలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేశారో చెప్పాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉంది కదా ఎన్ని నిధులు తీసుకువచ్చారో ప్రజలకు చెప్పి ఓట్లు అడగడానికి రావాలని డిమాండ్ చేశారు..నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో తప్ప మళ్ళీ నియోజకవర్గాల అభివృద్ధి వైపు చూసిందే లేదన్నారు..2009– 14 వరకు పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లు వేశారని, జమ్మికుంట లో అధునాతన రైల్వే స్టేషన్ నిర్మాణం, జమ్మికుంట పట్టణంలో రైల్వే బ్రిడ్జి, గ్రామ గ్రామానికి తాగునీటి సమస్య తొలగించుటకు బోర్లు వేశారని,విద్యాసంస్థలు ,వైద్య సంస్థలు తెచ్చారని గుర్తు చేశారు...బీజేపీ,బిఆర్ఎస్ లకు ఓటు ఎందుకు వేయకూడదో ఓటర్లకు అవగాహన కల్పించాలి..ఈ రెండు పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి..చదువుకున్న యువకులకు నిరుద్యోగం పెరిగింది..ధరలు పెంచారు.. రెండు పార్టీలు దొందు దొందే అన్నారు..బూత్ స్థాయిలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అడగాలి..ఓట్లు వేపించాలి..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లో వంద రోజుల్లోనే 3 అమలు చేశామని గుర్తు చేయాలన్నారు..కరీంనగర్ పార్లమెంటు లో మహిళల ఓట్ల శాతం అధికంగా ఉంది.వారికి గ్రామాల్లోకి వెళ్లి మహిళలకు అవగాహన కల్పించాలి.ఇంటింటికీ వెళ్లి ప్రతి బూత్ లో మెజారిటీ తెచ్చుకోవాలి..కరీంనగర్ పార్లమెంటు లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం..అని పిలుపునిచ్చారు..రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతున్నారు..సర్వేలు కాంగ్రెస్ కి అనుకూలంగా ఉన్నాయి..జూన్ 3 వ ఫలితాల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని చెప్పారు..బిఆర్ఎస్ కి ఓటు వేసి వృదా చేసుకోవద్దు..బీజేపీ సోషల్ మీడియా ప్రచారం తప్ప గ్రౌండ్ రియాలిటీ లేదని అన్నారు..నిజాన్ని ప్రచారం లో ఉంచాలి లేదంటే అబద్ధం ప్రపంచం చుట్టేసి అదే నిజం అవుతుందని బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారని తెలిపారు..బై బై బండి.. బై బై మోడీ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి..యువకులకు అవకాశం ఇవ్వాలని అన్నారు..రేపు రాజకీయంగా భవిష్యత్ ఉండాలన్న ఇప్పటి నుండే ప్రజల్లోకి వెళ్లాలి..సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు ఉన్నాయని,ఇప్పుడు కష్టపడితే మళ్ళీ మీ గెలుపుకు ఉపయోగపడుతుందని కార్యకర్తలలో తన మాటలతో ఉత్సాహం తీసుకువచ్చారు.

# ఏబిసిడి వర్గీకరణ చేసే బిజెపి,కే ఎమ్మార్పీఎస్ మద్దతు



కొనరావుపేట ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): :రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కలకోట రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలగందుల బిక్షపతి మాదిగ, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు ఎస్సీ రిజర్వేషన్ పార్లమెంట్ నియోజకవర్గాలైన వాటిని ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించకపోయినటువంటి రేవంత్ రెడ్డి ని మాదిగల ద్రోహిగా ప్రకటిస్తూ, కాంగ్రెస్ పార్టీని మాదిగల పల్లెలోకి వాడల్లోకి రానివ్వమని హెచ్చరిస్తున్నామని ఏబిసిడి వర్గీకరణకు మద్దతుగా నిలిచినటువంటి బీజేపీ కే మాదిగల మద్దతు, తెలుపుతున్నామని పార్లమెంటు నియోజకవర్గం సమావేశంలో భాగంగాఈ నెల 27 రోజున వేములవాడ పట్టణ కేంద్రనికి భీమేశ్వర గార్డెన్ లో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశానికి మహజననేత మంద కృష్ణ మాదిగ, ముఖ్య అతిథిగా వస్తున్నారని కావున ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ పసుల బేస్ కుమార్ మాదిగ ఎంఎస్పి నాయకులు మంగలి చంద్రమౌళి మాదిగ కోనరావుపేట మండల ప్రధాన కార్యదర్శి బుల్లె బాబు మాదిగ కలకోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వాల్ పెయింటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం కార్యాలయం ప్రారంభించిన కార్మిక శాఖ అధికారి

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వేములవాడ టు సిద్దిపేట బైపాస్ రోడ్ లో సిరిసిల్ల బిల్డింగ్ వాల్ పేపర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంఘం కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా కార్మిక శాఖ అధికారి రఫిక్ హాజరై బిల్డింగ్ వాల్ పెయింటర్ అసోసియేషన్ వారి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బిల్డింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ పెయింటర్ సభ్యులు, అందరూ కలిసికట్టుగా ఉంటూ మీలో ఎవరికైనా ఏ సమస్య వచ్చినా అందరూ కలిసి ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని. కోరారు ప్రతి ఒక్క పెయింటర్ లేబర్ కార్డు ఇస్రాం కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, బిల్డింగ్ వాల్ పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, సంకినేని శీను, ఉపాధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి శేఖర్, క్యాషియర్ సురేష్, అంబదాసు, సమ్మయ్య, శంకర్, కృష్ణ స్వామి, ఆజం, శ్రావణ్, బట్టు అర్జున్, అజయ్, సంపత్ తదితరులు ఉన్నారు.



# అప్పుడు నీటి కరువు ఇప్పుడు నీళ్ళ పాలు

**రైతన్న హరి గోసలు.. నీటి పాలైన వారి ధాన్యం**





గంభీరావుపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో కురిసిన అకాల వర్షం రైతులను ను నట్టేట ముంచింది. అప్పుడు నీటీ కరువుతో గోస ఇప్పుడు నీటి పాలై హరి గోసలు గంభీరావుపేట మండలంలోని నర్మల తో పాటు పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వారి ధాన్యం తడిసి ముద్దైంది. మరో వైపు ఈదురుగాలులకు మామిడి వంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి.అకాల వర్షం కారణంగా రైతులు పండించిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరు నెలల పాటు చెమటోడ్చి పండించిన దాన్యం చేతికి వచ్చే సమయంలో ఇలా వర్షం కారణంగా తడిసి ముద్దవ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇన్ని రోజులు కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షం వల్ల దెబ్బతిందని, ఐకెపి యాజమాన్యం తడిసిన ధాన్యాన్ని సైతం ఎటువంటి తరుగు లేకుండా మొత్తం ధాన్యాన్ని కొనాలని అలాగే వర్షం వల్ల ఎక్కువ దిగుబడి వచ్చే పంట కొంత నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం స్పందించి కొంత ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

## ఆభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠతో రామాలయం, హనుమాన్ ఆలయాలకు కొత్త శోభ

**కాల్వ సదాశివరెడ్డి దాతృత్వంతో**
**13 ఫీట్ల విగ్రహం ఏర్పాటు**
**దాతను అభినందిస్తున్న అర్చకులు, భక్తులు, గ్రామస్తులు**

హుజురాబాద్ / ప్రజాజ్యోతి : హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయానికి విశిష్టత ఉంది. ఇక్కడి హనుమాన్ దేవుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉంది. అయితే ఇటీవల ఇదే గ్రామానికి చెందిన కాల్వ సదాశివ రెడ్డి కుటుంబ సభ్యుల దాతృత్వంతో ఏర్పాటు చేసిన ఆభయాంనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠతో రామాలయం, హనుమాన్ దేవాలయాలకు కొత్త శోభ సంతరించుకుంది. కీ||శే|| కాల్వ (గుడిపాటి) రాజి రెడ్డి పేరున సతీమణి సుమతి, కుమారుదు కాల్వ సదాశివరెడ్డి స్వరూప దంపతులు రూ. లక్షా 65 వేలతో 13 ఫీట్ల ఎత్తుతో ఆభయాంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయగా ఇటీవల శ్రీసీతారాముల కళ్యాణం సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా కాల్వ సదాశివరెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు ఉదయమర్రి కృష్ణమూర్తిశర్మ, అర్చకులు శ్రీమాన్ వెంకటాచార్యులతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు

## అక్రమంగా నిల్వ ఉంచిన గంజాయి పట్టివేత

**750 గ్రాముల గంజాయి స్వాధీనం**
**టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందితుల వివరాలు: వెల్లడి**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 20: గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ నగర్ లోని ఒక ఇంట్లో గంజాయి ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా నిర్వహించిన గంజాయిని టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రవి ప్రసాద్ సిబ్బంది తో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భం గా టాస్క్ ఫోర్స్ సిబ్బంది తనిఖీ చేసి 750 గ్రాములు డ్రై గంజాయి నీ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రవి ప్రసాద్ మాట్లాడుతూ నిందితుల వివరాలు వెల్లడించారు. అక్కడ ఉన్న ఇద్దరినీ విచారించగ వారి పేర్లు బీరవేని అబిలాష్,గంగ్రేటి కార్తీక్ అని తెలిపారు. వారిని విచారించగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో అమ్ముతానని తెలపడం జరిగిందన్నారు. ని తదుపరి విచారణ కోసం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు

## వేసవి క్రీడా శిక్షణ శిభిరాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -20: పెద్దపల్లి జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు ఆసక్తి గలవారు ఏప్రిల్ 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడ ప్రాధికారసంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మే 1 నుంచి మే 31 వరకు 14 సంవత్సరాల లోపు బాల, బాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తమ ప్రతిభకు సంబంధించిన ధ్రువ పత్రాలను జత చేస్తూ ఏదైనా ఒక క్రీడలో మాత్రమే శిక్షణ ఇచ్చేందుకు ఏప్రిల్ 25 లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్థు రూమ్ నెంబర్ 225 నందు గల జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ నెంబర్ 9440167222 నందు సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పార్లమెంటులో తెలంగాణ ప్రజల గొంతుక వినోద్ కుమార్

**అభివృద్ధి పనులు అడ్డుకుంటే**
**మరో ఉద్యమం తప్పదు**
**కాంగ్రెస్ పాలనలో తెలంగాణ**
**అభివృద్ధి తిరోగమనం**
**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**





హుజురాబాద్ / ప్రజాజ్యోతి : పార్లమెంటులో తెలంగాణ ప్రజల గొంతుకగా బోయినపల్లి వినోద్ కుమార్ ఉంటారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం మార్నింగ్ వాక్ లో భాగంగా హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల మైదానం ఆవరణలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా వినోద్ కుమార్ తెలంగాణ ఏర్పాటు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. గతంలో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన అన్నారు. ఉప్పల్ బ్రిడ్జితోపాటు బిజిగిరి షరీఫ్ బ్రిడ్జి తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. కరీంనగర్ కి రైల్వే ఏర్పాట్లు కూడా కీలకపాత్ర పోషించారు అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. అభివృద్ధిలో భాగంగా హుజురాబాద్ గ్రౌండ్ ను కూడా మినీ స్టేడియం చేయడం కోసం పది కోట్లు వెచ్చించారని, పనులు జరుగుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనులు నిలిపివేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయాల్సి ఉండగా వాటిని అభివృద్ధి చేస్తుండగా అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కోసం చేసిన పనులు కొన్ని ఇప్పటికి మధ్యలోనే ఉన్నాయని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపే ప్రయత్నం చేస్తే మరో ఉద్యమం మొదలుపెట్టక తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ ఎంపీగా ఉండి నియోజకవర్గానికి తట్టెడు మన్నెనా పోశాడా చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కనీసం ఐదు సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా హుజురాబాద్ నియోజకవర్గం వర్గానికి రాలేదన్నారు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పురోగమనం వైపు అడుగులు వేస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనము వైపు పోతుందని అన్నారు. కరీంనగర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు.

### మరో అవకాశం ఇస్తే గతంలో కంటే కరీంనగర్ ని మరింత అభివృద్ధి చేస్తా

**- బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

కరీంనగర్ ఎంపీగా మరోసారి అవకాశం ఇస్తే కరీంనగర్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని టిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం మార్నింగ్ వాక్ లో భాగంగా హుజురాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలం సమస్యలపై ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు పరిధి లోని అన్ని నియోజకవర్గాల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడి తెలంగాణ ఆత్మగౌరవ బావుట ఎగురవిస్తానని ఆయన అన్నారు. గతంలో ఎంపీగా అవకాశం కల్పించినప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చామని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని అలాగే హుజురాబాద్ నియోజకవర్గం లో ఉప్పల్ బ్రిడ్జితో పాటు బిజిగిరి షరీఫ్ బ్రిడ్జి కూడా పూర్తి చేశామన్నారు. కరీంనగర్ రైల్వే మార్గానికి కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. కాజీపేట్ హసన్పర్తి హుజురాబాద్ మీదుగా కరీంనగర్ కు కలిపే రైల్వే మార్గాన్ని కూడా ఏర్పాటు చేయమని అప్పుడే చెప్పామని దానిమీద కేంద్ర ప్రభుత్వం సుముఖముగా లేకపోవడంతో ఆగిపోయిందని ఎంపీగా గెలిచిన అనంతరం తప్పకుండా హుజురాబాద్ కు రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. హుజురాబాద్, జమ్మికుంటలను ట్విన్ సిటీగా మారుస్తానని అన్నారు. కేంద్రం నుంచి హుజురాబాద్ నియోజకవర్గానికి రావలసిన నిధులను తప్పక తీసుకువస్తానని, హుజురాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో కలిసి పని చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రజలు గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, బీఆర్ఎస్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా పని చేయాలి

**పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




ఇల్లంతకుంట ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శనివారం రోజున ఆకస్మికగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకొని నేరాల నియాత్రణకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు ,సిబ్బంది విధులు నిర్వహించాలని, బ్లూకోట్స్ ,పెట్రో కార్ సిబ్బంది 24 గంటల పాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించే వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు,స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జిల్లా , కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ సదన్ కుమార్,ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

# అధిక దిగుబడుల కోసం లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-మెహర్' హైబ్రిడ్ వరి

**క్షేత్రప్రదర్శనలో విశిష్ట లక్షణాలను వివరించిన**
**కంపనీ మేనేజర్ గంగా రెడ్డి**

గంభీరావుపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికీ చెందిన రైతు బీబీలాల్,లక్ష్మీ సీడ్స్ వారు నూతనంగా ఉత్పత్తి చేసి రైతులకు విడుదల చేసినటువంటి లక్ష్మీ-మెహర్ అనే హైబ్రిడ్ వరి విత్తనాన్ని తన 2 రెండు ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది.ఈ వరి విత్తనాల గురించి కంపనీ మేనేజర్ గంగా రెడ్డి మాట్లాడుతూ,ఈ లక్ష్మీ-మెహర్ విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని అధిక రోగనిరోధక శక్తి వుండడంవలన రైతులకు పురుగుమందు పిచికారి ఖర్చు చాల తక్కువ,మొగిపురుగు,తెల్లకంకి,సుడి దోమ లాంటి తెగుళ్లను సమర్ధవంతంగా తట్టుకుంటుంది అనే విశిష్ట లక్షణాలను వివరించారు.ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో కరీంనగర్ జిల్లా మార్కెట్ కి చెందిన రాజరాజేశ్వరి ఆగ్రో యజమాని సుమన్ అలాగే చుట్టు పక్కల 5 గ్రామాల రైతులు 200 మందికి పైగా హాజరుకావడం జరిగింది.

